మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :278 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 09-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం


Ph: 9912580066

## సంచలన ప్రతిపాదనలు



హైదరాబాద్: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్?లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు .. కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మ్నెత్తం 28 అంశాలపై చర్చించి ప్రతిపాదనలు రూపొందించారు. మెట్రో రెండో దశ, మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం సహా పలు ప్రధాన అంశాలను అందులో పొందుపర్చారు. వీటికి కేంద్రం అనుమతులు, నిధులు మంజూరు చేసేలా తెలంగాణ ఎంపీలు పావులు కదపనున్నారు. ఈ సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సహా కాంగ్రెస్ ఎంపీలు కాగా.. బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు మాత్రం గైర్హాజరయ్యారు. సమావేశానికి రావాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించినప్పటికీ ముందే ఖరారైన షెడ్యూల్ కారణంగా వారిద్దరూ హాజరు కాలేదు.

2లో



## ఆడబిడ్డలు కోటీశ్వరులు కావాలి
# నా ఆకాంక్ష అదే...!

హైదరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ (శనివారం) పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీకి వెళ్లిన సీఎం.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దాదాపు రూ.550 కోట్లతో యూనివర్సిటీ నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో భారీఎత్తున నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సులను రేవంత్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఆ తర్వాత మహిళా సంఘాల స్టాల్స్‌ను మంత్రులతో కలిసి సందర్శించారు. అక్కడే మహిళా పెట్రోల్ బంకుల నమూనాను పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యులతో వారి ఉత్పత్తుల గురించి ముచ్చటించారు. వారు తయారు చేసిన రాగి లడ్డూని రేవంత్ రుచి చూసి ప్రశంసించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "వందేళ్ల చరిత్ర కలిగిన చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ.550 కోట్ల నిధులు కేటాయించాం. అంతర్జాతీయ యూనివర్సిటీలతో విద్యార్థులు పోటీ పడాలి. మహిళా రిజర్వేషన్ కోసం సోనియా గాంధీ కృషి చేశారు. రాజకీయాల్లోకి మహిళలు కూడా రావాలి. అవకాశం వస్తే ఆడవారు ఏ రంగంలోనైనా రాణిస్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. గత పదేళ్లపాటు ఆడబిడ్డలకు గ్రహణం పట్టింది. వారి ఆశీర్వాదంతోనే గ్రహణం తొలగిపోయింది. ఇప్పుడు ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడ్డారు. కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారు.

2లో

## భారతదేశ సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ మరోసారి హాట్ కామెంట్స్..!



భారతదేశం, అమెరికా మధ్య సుంకాల సమస్య రోజురోజుకూ జటిలం అవుతోంది. భారతదేశం సుంకాలను తగ్గించడానికి అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం (మార్చి 7) కీలక ప్రకటన చేశారు. సుంకాలకు సంబంధించి భారతదేశం %-% అమెరికా మధ్య ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. దాని గురించి ఇంకా వివరణాత్మక సమాచారం వెల్లడి కాలేదు.ఈ ఏడాది చివరి నాటికి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంను ఖరారు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య ఒప్పందం కుదిరింది. దీనికి సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయి. ఏదీ ఖరారు కాలేదు. రెండు దేశాలకు వాటి స్వంత ప్రయోజనాలు ఉన్నాయి. భారతదేశం తన ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ముందుకు తీసుకువెళుతుంది. దీనికి సంబంధించి చర్చ కొనసాగుతోంది.

ఇందుకు సంబంధించి, కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ఇటీవల అమెరికాను సందర్శించారు. అక్కడ సుంకాలకు సంబంధించి చర్చలు జరిగాయి. అయితే, టారిఫ్‌పై తుది ఫార్మాట్ ఏమిటనే దానిపై ఇంకా ఏమీ ఖరారు కాలేదు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల

2లో

## రేవంత్ ప్రభుత్వం మహిళల కంట కన్నీరు పెట్టిస్తోంది..బండి సంజయ్ ఫైర్



హైదరాబాద్: మహిళా సాధికారతను చేతల్లో చూపుతున్న మహనీయుడు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. మహిళలు శక్తి స్వరూపాలని అభివర్ణించారు. స్త్రీలను అత్యంత గౌరవిస్తూ అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. రాష్ట్రపతి, ఆర్థిక మంత్రిగా మహిళలకు బాధ్యతలు అప్పగించిన పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. 'మహిళా శక్తి' అంటే పెద్దపెద్ద ప్రకటనలు, ప్రసంగాలకే పరిమితమవడమా అని ప్రశ్నించారు. మహిళలకు ప్రతినెలా రూ.2500లు హామీ ఏమైందని రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. తులం బంగారం, స్కూటీ హామీలు ఎటు పోయాయని బండి సంజయ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు.

2లో

## అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ డుమ్మాపై
# సీతక్క ఫైర్


హైదరాబాద్, మార్చి 8: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఎంపీలు హాజరుకాకపోవడంపై మంత్రి సీతక్క (%వీఅఅఱవతీ ూవవ్ష్ఠుఎఝ%) ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీం అని మరోసారి రుజువైందన్నారు. కేసులు ఉన్నాయి కాబట్టే వారు కేంద్రంపై పోరాటం అంటే సమయానికి ఎగ్గొడతారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవన్నారు. అందుకే అఖిలపక్ష ఎంపీల సమావేశానికి రాలేదన్నారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పదే పదే కోరే బీఆర్ఎస్ ఈరోజు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్రంపైఏ విధంగా పోరాటం చేయాలో ఎందుకు చెప్పలేదని మంత్రి విరుచుకుపడ్డారు.




## అధికారం కోల్పోయి 30 ఏళ్లయింది: రాహుల్ గాంధీ

అహ్మదాబాద్: కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఓట్లు అడిగే ముందు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆ పార్టీ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో శనివారంనాడు నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దాదాపు 30 ఏళ్లుగా మనం గుజరాత్‌లో అధికారానికి దూరంగా ఉండిపోయామని అన్నారు.

## మంత్రి కొండా సురేఖ షాకింగ్ కామెంట్స్



హైదరాబాద్: వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఇవాళ(శనివారం) హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కలిశారు. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు కొండా సురేఖ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగులో ఉన్న రైల్వే పనులు చేయాల్సిన కార్యక్రమాల గురించి అరగంటకు పైగా తమతో చర్చించి సానుకూలంగా స్పందించారని అన్నారు.

2లో

# మహిళలకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి..

ఇందిరమ్మ రాజ్యం కావాలని మహిళలు కోరుకున్నారు. 65 లక్షల మంది ఆడవారు స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారు. ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణను స్వయం సహాయ సంఘాలకు అప్పగించాం. పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే బాధ్యతా వారికే అప్పగించాం. ఆడబిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన కష్టం కాదు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీపడేలా చేస్తాం. ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు నిర్మిస్తున్నాం. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా చేస్తాం. తెలంగాణ ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు మహిళలు యజమానులు. మహిళలకు చట్టసభల్లోనూ రిజర్వేషన్లు ఉండాలని సోనియా కృషి చేశారు. మహిళలకు అండగా ఉన్నది ఇందిరమ్మ రాజ్యమే. ప్రతి మండలంలో రైస్ మిల్లులు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నాం. మహిళా సంఘాల వ్యాపారాల్లో పన్ను మినహాయింపులు ఇస్తాం. టన్నెల్ కూలితే, పంటలు ఎండితే బీఆర్ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారు. వారి పైశాచికానందం కోసం నన్ను తిడుతున్నారు. ప్రజలకు కష్టం వస్తే ఆదుకునే ప్రయత్నం చేయాలి. మంచి సూచనలు ఇవ్వాలి. అంతేకానీ దురుద్దేశంతో విమర్శలు చేస్తే సరికాదు. ఆడబిడ్డలు అన్నగా మాట ఇస్తున్నా. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా. కేసీఆర్ మొదటి టర్మ్‌లో అసలు మహిళా మంత్రే లేరు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు ఇచ్చి గెలిపించుకుంటామని" చెప్పారు.

# సంచలన ప్రతిపాదనలు

ఆ 28 అంశాలు ఇవే..

ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ఆమోదం, ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ రేడియల్ రోడ్ల అభివృద్ధి

మెట్రో రెండో దశ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం

గోదావరి–మూసీ నది లింక్ ప్రాజెక్ట్, హైదరాబాద్ కోసం మురుగునీటి పారుదల మాస్టర్ ప్లాన్

వరంగల్ భూగర్భ డ్రైనేజీ ప్రణాళిక, బందర్ పోర్టు నుంచి హైదరాబాద్ సమీపంలోని డ్రై పోర్టు వరకూ గ్రీన్‌ఫీల్డ్ హైవే

ఎస్?సీసీఎల్ కోసం బొగ్గు బ్లాకుల కేటాయింపు, సెమీకండక్టర్ మిషన్, ఐపీఎస్ కేడర్ సమీక్ష

పీఎస్?డీఎఫ్ కింద పథకాల మంజూరు, పీఎం కుసుమ్–ఏ, బీ, సీ కింద కేటాయింపు

తాడిచెర్ల బొగ్గు బ్లాక్–%××% మైనింగ్ లీజు, వివిధ కార్పొరేషన్లు/ఎస్?పీవీల రుణ పునర్నిర్మాణం

వర్తించే ఇంటర్‌తో %+టూ+%కి చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని విజ్ఞప్తి

ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద %+శీ+%కి చెల్లించాల్సిన గ్రాంట్ విడుదల కోసం అభ్యర్థన

2014–15 ఆర్థిక సంవత్సరానికి సీఎస్ఎస్ నిధుల విడుదలలో లోపాన్ని సరిదిద్దమని అభ్యర్థన

ఏపీబిల్డింగ్, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు, కార్మిక సంక్షేమ నిధిలో తెలంగాణకు వాటా కోసం నిధులను బదిలీ చేయాలని అభ్యర్థన

ఏపీ పవర్ కార్పొరేషన్ నుంచి రావాల్సిన మొత్తానికి సంబంధించి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి, రాష్ట్రంలో రైళ్ల కనెక్టివిటీ పెంచాలని విజ్ఞప్తి

ఖమ్మంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్, వెనకబడిన ప్రాంతాలలో రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడం

పీఎం మిత్రా పార్క్ పథకం కింద కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు

అన్‌కవర్డ్ జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 08: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు మహిళ ఉద్యోగినులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉపాధి, అన్ని రంగాల్లో అభివృద్ది చెందాలని కొనియాడారు. అనంతరం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సీ ఎన్ టీకేఆర్ లక్ష్మి, సూపర్వైజర్స్ ఉపేంద్ర, రజాల్ బి, ఫార్మసిస్ట్ శోభ రాణి, భారతి, రజిత, రూప , స్వప్న, స్వాతి, కమల, మనీ, నాగమణి , మౌనిక, నాగలక్ష్మి ఆఫ్రిన్, శైలజ, ఆశాలు ఎల్డి కంప్యూటర్ నవీన్, ఆకారపు భాస్కర్, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న ,చారి ,యాదగిరి, పాల్గొన్నారు.

# భారతదేశ సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ మరోసారి హాట్ కామెంట్స్..!

ప్రకారం ఆస్ట్రేలియా, యుఎఇ, స్విట్జర్లాండ్, నార్వే సహా ఇతర దేశాలపై భారతదేశం ఇటీవల సుంకాలను తగ్గించింది. %ఖఖ% , యూరోపియన్ యూనియన్‌తో కూడా ఇలాంటి చర్చలు జరుగుతున్నాయి. అమెరికాతో చర్చలు కూడా ఈ సందర్భంలోనే జరుగుతున్నాయి.ఏప్రిల్ 2, 2025 నుండి అమెరికా కంటే ఎక్కువ పన్నులు వసూలు చేసే అన్ని దేశాలపై పరస్పర సుంకాలు విధిస్తామని డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు అమెరికన్ తయారీని పెంచుతాయని, ఉపాధిని పెంచుతాయని ట్రంప్ అన్నారు. ట్రంప్ మాట్లాడుతూ, "ఆర్థిక, ఆర్థిక, వ్యాపార దృక్కోణంలో ప్రపంచంలోని దాదాపు ప్రతి దేశం చేత పూర్తిగా మోసపోయామని, కెనడా, మెక్సికో, తరువాత మీరు నేరుగా లైన్ లో వెళ్ళండి. భారతదేశం చాలా ఎక్కువ సుంకాలు విధిస్తుంది. భారతదేశంలో ఏమీ అమ్మలేని పరిస్థితి. ఇది దాదాపుగా పరిమితం చేసేది." "అయితే సుంకాలపై భారత్ పునరాలోచనలో పడిందన్నారు ట్రంప్. సుంకాలపై మన గళం గట్టిగా వినిపిస్తుండడంతో.. భారత్ కూడా ఇప్పుడు సుంకాలు తగ్గించేందుకు సిద్ధమైందన్నారు ట్రంప్.

# మంత్రి కొండా సురేఖ షాకింగ్ కామెంట్స్

వరంగల్‌కు సంబంధించి తాము అడిగిన సమస్యలతో పాటు వరంగల్ రింగ్ రోడ్డుకు కృషి చేస్తామని అశ్విని వైష్ణవ్ స్వయంగా ఒప్పుకున్నారని చెప్పారు. ఈ సందర్భగా అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాజీపేట డివిజన్ వేరుగా ఏర్పాటు చేయాలని కోరామన్నారు. డోర్నకల్ భద్రాచలం రైల్వే లైన్ ఉంది కానీ బ్రిడ్జి పూర్తి కాలేదని.. దానిపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్నటువంటి బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు కూడా ఇక్కడి సమస్యలపై వినతి పత్రాలు అందజేశామని మంత్రి కొండా సురేఖ గుర్తుచేశారు. ఏపీలో ఐదు డివిజన్లు ఉన్నాయని... హైదరాబాద్ తర్వాత పెద్ద మహా నగరం వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ వచ్చిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్‌ను ఎవరో వచ్చి తామిచ్చామని చెప్పుకుంటే పర్వాలేదన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పి మాటలతో కోటలు కట్టింది కానీ ఏం చేయలేదని మండిపడ్డారు. వరంగల్‌కు ఇండస్ట్రీస్ రాలేదు రావాల్సినటువంటి ఎయిర్‌పోర్ట్ ఎప్పుడో రావాల్సి ఉన్నా ఇంకా రాలేదని చెప్పారు. తమ అందరి కృషితో రైల్వే లైన్ల విస్తరణ ఏర్పాట్లు సాధించుకుందామని అన్నారు. చాలా కాలంగా ప్రజలకు ఉపయోగపడే పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అన్నింటిని అభివృద్ధి చేసుకునే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో తామంతా పనిచేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్‌తో సహా తదితర అంశాలపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను విజ్ఞప్తి చేశామన్నారు. వాటన్నిటిపై ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి కొండా సురేఖ చెప్పారు. బీజేపీలో గెలిచిన కేంద్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్రం గురించి ఏం పట్టనట్టుగా ఉండటం బాధాకరమని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఇకనుంచి అయినా పార్టీలను పక్కనపెట్టి అందరం అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి పనులకు బీజేపీ నేతలు సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి వరంగల్‌ను అతిపెద్ద రెండో రాజధానిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయాలనుకుంటున్నారని అన్నారు. వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ కలసాకారం అవుతున్న వేల దానికి అనుగుణంగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరామని అన్నారు. వరంగల్ ఓఆర్ఆర్ చుట్టూ రైల్వే సదుపాయాన్ని ఇవ్వడంతో పాటు చింతనపల్లిలో ఉన్న కాకతీయ టెక్స్‌టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కోరామని చెప్పారు. వెంటనే స్పందించిన అశ్విని వైష్ణవ్ రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# రేవంత్ ప్రభుత్వం మహిళల కంట కన్నీరు పెట్టిస్తోంది..బండి సంజయ్ ఫైర్

బెల్టు షాపుల నిర్మూలన వాగ్దానం ఏమైందన్నారు. తెలంగాణ మహిళలు రాణిరుద్రమదేవి వారసులు అని బండి సంజయ్ కుమార్ కొనియాడారు. మహిళలను మభ్యపెట్టే పాలకులకు కర్రు కాల్చివాత పెట్టడం తథ్యమని హెచ్చరించారు. మహిళలు అంటే అమ్మవారి శక్తి స్వరూపాలు... సృష్టికి మూల కారకులు అని ప్రశంసలు కురిపించారు. కుటుంబాన్ని, సమాజాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న స్త్రీమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సృష్టిలో ఏమీ ఆశించకుండా పిల్లల ఎదుగుదలకు జీవితాన్నే త్యాగం చేసేది తల్లి మాత్రమే అని చెప్పారు. అక్కా చెల్లెళ్ల రూపంలో, భార్యగా తోడునీడగా నిలిచేది స్త్రీ మూర్తులే అని చెప్పుకొచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు.

# వ్యవసాయ మార్కెట్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళా సిబ్బందిని శాలువాతో సన్మానించిన చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ మండల కేంద్రంలో ఉన్న మహిళలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న మహిళలందరికీ శాలువాలతో సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సాధికారత, లింగ సమానత్వం సాధించే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలోనూ మహిళలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని గుర్తుచేశారు. సృష్టికి మూలం, జగతికి ఆధారం, అలుపెరగని శ్రమతత్వంతో పనిచేస్తున్న నారీశక్తికి చైర్మన్ ప్రత్యేక వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేష్, మమ్మద్ ఆఫీస్, పాలెపు చంద్రశేఖర్, దొడ్డ రమేష్, ఆంగోతు రాములు నాయక్, సోమయ్య, యస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, రాజు, సుధాకర్ నాయక్, రాములు నాయక్, సైదా నాయక్, భీమా నాయక్, హమాలీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కాజిపేట్ మార్చి 8 నమస్తే హైదరాబాద్ కాజీపేట పట్టణ పరిధిలో రహమత్ నగర్ ప్రాంతంలో ఎం.వి సమతా రాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమానికి పాల్గొన్న ప్రతి ఒక్కరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు అన్నీ రంగాలలో ముందుండాలని వారు ప్రతి పనిలో సమాన హక్కులు పొందుతూ గౌరవప్రదంగా బతకాలని వారి ఆరోగ్యంగా ఉంటేనే ఇటు సమాజం అటు ఇల్లు ఆరోగ్యంగా ఉంటుందని చెప్పుతూ రాబోయే రోజులలో మహిళలకు ఎలాంటి అవసరాలు అవకాశాలు ఉన్నా కూడా నన్ను నేరుగా కలిసి ఒక సమస్యను చెప్పుకోవచ్చని తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంత పెద్దగా నిర్వహించిన ఎంవి సమతా రాజు అభినందిస్తూ ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని వారిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు

# మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ మార్చి 8 నమస్తే హైదరాబాద్

58వ డివిజన్‌లో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రోజున శాలువాతో సన్మానించారు. బహుమతులు అందజేశారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మహిళా సాధికారతకు సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు

మహిళల రక్షణకు ప్రతీ ఒక్కరూ కంకణబద్దులు కావాలని కోరారు

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఓట్లు దండుకొని ... వారిని మోసం చేసిందని అన్నారు.

ప్రతినెల మహిళలకు 2500 ఇస్తానన్నారు... ఏడాదిన్నర అయింది 2500 ఏవి అని మహిళలు ఎదురు చూస్తున్నారు...

వృద్ధులకు 4000 పెన్షన్ ఇస్తా అన్నారు, వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తా అన్నారు ఏమైంది... పెరిగిన పెన్షన్ ఎప్పుడు వస్తుందని ఆయా వర్గాలు ఎదురుచూస్తున్నారు...

500 కే గ్యాస్ సిలిండర్ అని హామీ ఇచ్చారు... ఆ హామీ అమలు అతిగతి లేదు...

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా అన్నారు...

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తా అన్నారు ఏవీ అమలు చేయడం లేదు



కానీ కేసీఆర్ హయాంలో వృద్ధుల పెన్షన్ 200 కాస్తా 2000 అయింది

బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం జరిగింది

సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెట్టించడం జరిగింది

కేసీఆర్ కిట్టు పేరిట బాబు పుడితే 12000 అమ్మాయి పుడితే 13000 ఆర్థిక సాయం చేయడం జరిగింది

ఆడపిల్ల పెళ్లి కోసం కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి లక్ష 16లు అందించడం జరిగింది

మహిళలకు వడ్డీ రేని రుణాలు అందించడం జరిగింది

మహిళ పారిశ్రామికవేత్తలకు 30% రాయితులు కల్పించడం జరిగింది

స్థానిక సంస్థల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేయడం జరిగింది

కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇమ్మడి లోహితా రాజు, నాయకులు పులి రజినీకాంత్, కొండపాక రఘు, స్నేహిత్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశలు ఆ " వరి"... తడి కోసం రైతన్నల పాట్లు

- పంటలు ఎండిపోతున్న... పట్టించుకోని ప్రభుత్వం
- నెర్రెలు పారుతున్న పంట పొలాలు
- ఎండిపోతున్న పొలాలు.. బోరుమంటున్న రైతన్నలు
- ఎండిన పంటలకు నష్ట పరిహారం ఒక ఎకరానికి 25 వేలు ఇవ్వాలి
- తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ మండల అధ్యక్షులు





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చ్ 8:

భూగర్భ జలాలు అడుగంటి బావులు, బోర్లలో నీరు లేక, ఎస్సారెస్పీ కాల్వలకు జలాలు రాక వరి పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాల్వల ద్వారా ఎస్ఆర్ఎస్పి నీళ్లు ఇవ్వనందున ఎండి పోయిన పంట పొలాలకు ఒక ఎకరానికి 25 వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ కాల్వాలద్వారా నీళ్ళుస్తాయనే ఆశతో రైతాంగం యాసంగి నాట్లు వేశారని చివరకు పొట్టలమీద ఉన్న పొలం నీళ్లు రాక ఎండి పోతుంటే చూసిన రైతు గుండె గుబెల్ మంటుందని అన్నారు. శనివారం తుంగతుర్తి మండల పరిధిలోని సూర్యతండా లో ఎండిన పంట పొలాలలో రైతులు బి ఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి నిరసన తెలియ చేశారు. రైతు ఏడ్చినా పాపం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగలడం ఖాయమన్నారు. కావాలని కెసిఆర్ ను బదనామ్ చెయ్యడం కోసం మెడిగడ్డ లో నీళ్లు ఆపకుండా అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు నింపకుండా కాంగ్రెస్ ప్రభుత్వపెద్దలు ఇసుకను లారీలకు లారీలు తరలిస్తూ వేల కొద్ది వ్యాపారం చేస్తున్నారని కాళేశ్వరం ద్వారా మోటార్లు నడిపించి నీళ్లి చే అవకాశం ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పంటలు ఎండిపోయాయని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వం లో ఈ యాసంగి సీజన్ లో చెరువు లు నిండు కుండలా ఉండి అలుగులు పొసే పరిస్థితి ఉంటే ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం లో చెరువులన్నీ నీళ్లు లేక వెల వెల పోతున్నాయని అన్నారు. కావాలని నిర్లక్ష్యం గా ప్రభుత్వం రైతుల పంటలు ఎండబెట్టిందని ఈ పరిస్థితి నుండి రైతులను కాపాడాలని రైతులు పదే పదే వేడుకుంటున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని అన్నారు. అందుకే ఇలాంటి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ కి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పటం ఖాయమని తెలిపారు . కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసే నాయకులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్య నాయక్ తండ తాజా మాజీ సర్పంచ్ లకావత్ యాకూ నాయక్, మాజీ ఎంపిటీసి మాన్సింగ్ నాయక్,భారత రాష్ట్ర సమితి నాయకులు లాకావత్ మోహన్ లాల్ నాయక్, గుగులోత్ లావోజీ నాయక్,గుగులోత్ ధర్మా నాయక్, శ్రీను నాయక్, మంగు నాయక్, బిక్షం నాయక్, యాదగిరి నాయక్, వెంకన్న నాయక్, బద్దు నాయక్,రాజేందర్, వెంకన్న, జాటోత్ రాము,జి. జేత్య నాయక్,లింగా, దేవా, ధన్సింగ్ మహిళా రైతులు జాటోత్ కైలా, బానోత్ సరోజ,తారా, సోనా,సుగుణ, సరోజ, నీలా, చిన్ని తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ ఆసుపత్రిలో అరుదైన సర్జరీ.. యువకుడికి పునర్జన్మప్రసాదించిన వైద్యులు

నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(%చీ×మీ%).. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఆస్పత్రి పేరు తెలియని వారుండరు.. నిత్యం పేషెంట్లతో రద్దీగా ఉండే నిమ్స్ ఆధునిక హంగులను సంతరించుకుంటోంది. హైదరాబాద్ , పంజాగుట్టలో ఏడో నిజాం కాలంలో నిమ్స్‌ను ఏర్పాటుచేశారు. అనంతర కాలంలో ఇది రాష్ట్రస్థాయి యూనివర్సిటీగా మారింది. నిమ్స్ ఆసుపత్రికి నిత్యం వేల మంది ఓపీ సేవలకోసం వస్తుంటారు. రోజుకు 2,500 నుంచి 3,000 మంది వరకు వస్తుంటారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ కింద వేలాది మందికి ఉచితంగా చికిత్స అందిస్తుంటారు. అయితే తాజాగా తీవ్రమైన గుండె జబ్బుతో బాధపడుతున్న 19 ఏళ్ళ యువకుడికి నిమ్స్ డాక్టర్లు పునర్జన్మను ప్రసాదించారు

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళ కార్పొరేటర్ కు సన్మానం

కాజీపేట, మార్చి 8 (నమస్తే హైదరాబాద్)

మహిళా దినోత్సవం పురస్కరించుకొని మడికొండ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 64 వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డిని వాసవి క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత తోటి మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రావికంటి వాసవి, పెద్ది లావణ్య, దొంతుల సుహాసిని, దొంతుల మాధవి, ఆకుల రాణి, తుమ్మనపల్లి లత తదితరులు పాల్గొన్నారు



# మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ సిబ్బందిని సన్మానించిన మమత మహేష్ గౌడ్



ఘట్కేసర్ మార్చ్ 8 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ గ్రామం మాజీ సర్పంచ్ వేముల మమత మహేష్ గౌడ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ మహిళా సిబ్బందిని తన నివాసంలో ఘనంగా సన్మానించింది. మమత మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తుచేస్తూ ప్రపంచం, దేశ వ్యాప్తంగా ఉన్న మహిళలను గౌరవించే దినోత్సవం, ఒక మగవాడు విజయ వెనుక తల్లి చెల్లి అక్క కూతురు ఇలా ఎవరో ఒక శ్రీ మూర్తి ఉండే ఉంటారు, వారు చేస్తున్న త్యాగాలను గుర్తిస్తూ, ప్రతి ఒక్కరు సహకరించాలని, ప్రపంచంలో ఉన్న మహిళామూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాకు అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి గూడ లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం

## స్వేచ్ఛ సమానత్వం మహిళల హక్కు




పోచారం మార్చి 8 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగుడా గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. సిఐటియు నాయకులు చింతల యాదయ్య, ఏం సబిత మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతూ, ప్రపంచవ్యాప్తంగా మహిళలు మార్చి 8వ తేదీన అంతర్జాతీయ దినోత్సవం గా జరుపుకుంటారు, ప్రజాస్వామ్యం సోషలిజం కోసం పోరాటం చేస్తున్న ప్రపంచవ్యాప్తంగా విప్లవ మహిళలకు సంఘీభావం ప్రకటించిన ఒక సందర్భంగా ఈ సదస్సు నిర్ణయంతో ప్రపంచ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఉనికిలోకి వచ్చింది. ఆనాటి సమాజంలో మహిళలు పోషించిన విప్లవాత్మక పాత్రను గమనించి, మహిళలు చూపగలిగే పోరాట పటిమను అంచనా వేయగలిగారు. మహిళలందరూ సమిష్టిగా కలిసి ఏదైనా సాధించగలరు, అన్ని రంగాలలో మహిళలు తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళలు ఎల్లమ్మ యాదమ్మ సత్తమ్మ వేణుగా రజిత సుశీల లక్ష్మీ సుజాత సుమిత్ర భారతమ్మ అంజన్న వజ్రమ్మ లావణ్య నాగమ్మ లత మంజుల నరసింహ సరిత, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



## కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం...

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ లో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమె నివాసంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకలలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి పీఏసీ చైర్మన్ ,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలను సన్మానించి, వారికి చీరలను అందచేసి, కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, నాగరాజు, ఓ .వెంకటేష్, ఎల్లమయ్య, భవాని, నరేందర్ బల్లా, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## మిరియాల రాఘవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మిరియాల రాఘవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చందానగర్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మిర్యాల రాఘవరావు, డైరెక్టర్స్ మిరియాల ప్రీతం , యామిని దివ్య ప్రీతం, గాలి అనిల్ కుమార్, కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ హాజరయ్యారు. రాజకీయ, విద్య, వైద్య, వ్యాపార రంగాలలో ఉన్నత స్థితికి చేరుకుని సమాజ సేవ చేస్తున్న మహిళలను సన్మానించారు. సన్మానం అందుకున్న వారిలో పూజిత గౌడ్, నాగలక్ష్మి, కరుణ , వరలక్ష్మి ఉన్నారు. కార్యక్రమంలో ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీలలో విజేతలైన వారికి బహుమతి ప్రదానం చేశారు.

## కైదమ్మకుంట చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువులో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యూజీడీ పైప్ లైన్ చేపట్టడం జరిగింది. ఈ పైప్ లైన్ సరిగ్గా పనులు చేపట్టక నిరుపయోగంగా దేనికి పనికి రాకుండాపోవడంతో ఔట్ లెట్ లో నీరు సక్రమంగా పోవడం లేదని ఇరిగేషన్ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు ఈ సమస్య ను గాంధీ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు,ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంరక్షించుకోవాలని, చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రకాష్ గౌడ్,దేవేందర్ గౌడ్, రాంబాబు గౌడ్, హరికృష్ణ ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య, రాము తదితరులు పాల్గొన్నారు.



## మహిళలపై కేంద్రప్రభుత్వ మనువాద ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

### డి. స్వరూప పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు

### శామిక వర్గ మహిళలపై సాగుతున్న లైంగిక,శ్రమ దోపిడీలను ఖండించండి

### కొత్తపల్లి శివ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి







నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 8: అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుండి గాంధీ పార్క్ వరకు మహిళల భారీ ప్రదర్శన అనంతరం గాంధీ పార్కో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారాసాని చంద్రకళ అధ్యక్షతన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు డి.స్వరూప, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న, దివాలా కోరు రాజకీయ విధానాల వలన మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాదులు చేస్తున్నటువంటి దుర్మార్గపు విధానాలకు మోడీ ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు. హిందువులంతా బంధువులని చెప్పే ఈ మతోన్మాదులు నేను హిందూ మహిళను మీకు దండం పెడతా మీ కాల్ మొక్కుతానని మొరపెట్టుకున్న విడవకుండా అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గులు అన్నారు. మహిళా అంటే ఒక సరుకు అనే విధంగా ఈ వ్యవస్థ అనుసరిస్తున్న విధానాలు ఉన్నాయి అని అన్నారు. అన్ని రంగాలలోని మహిళలపై ఈ విధానపు హింస కొనసాగుతుందని తెలియజేశారు.మనువాదపు భావజాలకు వెలుగులో పురుషాధిపత్యం జడలు విప్పిన రాక్షసిలాగా కరాల నృత్యం చేస్తూ మహిళలను దోపిడీ పీడనలకు గురి చేస్తుందని అన్నారు. కరోనా రక్కసి రూపం మార్చుకునే విధంగా, పురుషాధిపత్య భావజాలం రూపులు మార్చుకుంటూ మహిళలను రోజురోజుకు అణచివేతకు గురి చేస్తుందని అన్నారు. అందుకే ఆర్థిక దోపిడి లేని, శారీరక హింసలేని, మానసిక వేదనలేని, స్త్రీ పురుషులు అందరూ సమానంగా జీవించే నవ సమాజ నిర్మాణం కోసం అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా ప్రతిన పూనుదామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక,రచయిత్రి కె.శిరీష, జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక,సహాయ కార్యదర్శి సంతోషి మాత, కోశాధికారి జయమ్మ, జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు పద్మ, హుజూర్ నగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి,పావని, రేష్మ,శ్యామల,మరియమ్మ, సత్తమ్మ, మాలంబి,పద్మ, పేర్ల మల్లమ్మ,గౌరమ్మ,లక్ష్మి,కల్పన, రేణుక,చిట్టి,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తారానగర్ విద్యానికేతన్ మోడల్ హైస్కూల్ లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిభోయిన రామస్వామి యాదవ్,ఎంవీఆర్ గ్రూప్స్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు దేవారెడ్డి విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జంట సర్కిల్ల పరిధిలోని యాభై కాలనీల్లో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు.అనంతరం విజేతలకు బహుమతులను ప్రముఖ సంఘ సేవకులు మూల వేంకటేష్ గౌడ్ సౌజన్యంతో ఆచార్య విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో అందరూ జీవితం లో నైతిక విలువలు పాటిస్తూ%ు% మహిళలను ఎటువంటి వేధింపులు లేకుండా గౌరవిస్తూ సమానంగా భావిస్తూ మహిళా సాధికారతకై చేయూతనియ్యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి విజయజ్యోతి, మేకల విజయలక్ష్మి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీమతి వాణి సాంబశివరావు,అమ్మయ్య చౌదరి,జనార్ధన్, విజయలక్ష్మి, సుశీల, జివి రావు, శివరామకృష్ణ, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## నాగారం పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 08) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాగారం పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం ఐలయ్య మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్స్ లావణ్య రెడ్డి,సల్మా బేగంలను శాలువాలతో సత్కరించారు. వారు నియమ నిబద్ధతతో పనిచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అని రంగాలలో ముందు ఉండాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని లేదా షీ టీమ్స్ ని సంప్రదించాలని సూచించారు. మహిళలు దేనిలోనూ తక్కువ కాదంటూ లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా మానవజాతి మనుగడకు ప్రాణం పోసే మహిళ ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం అన్నింటా సగం అంటూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో విజయాలు సాధిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాటిస్ఫూర్తితో నేడు మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా సమానత్వ సాధనకై పోరాడుదాం

## మహిళా కూలీల రాష్ట్ర కో కన్వీనర్ కూకుట్ల చొక్కాకుమారి పిలుపు



నమస్తే హైదరాబాద్ : పని గంటల తగ్గింపుకోసం, సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది యువతులు, మహిళలు విరోచితంగా పోరాడి కాల్చివేతకు గురై వీరనారీమణుల బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు , హత్యలు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని మహిళా కూలీల రాష్ట్ర కో– కన్వీనర్ కూకుట్ల చొక్కాకుమారి పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో " అంతర్జాతీయ మహిళా దినోత్సవం " సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశంలో సదస్సు నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొక్కాకుమారి పాల్గొని మాట్లాడుతూ ఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని ఈరోజు అంత అంతర్జాతీయంగా మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమైన రోజుగా నిలిచిందని అన్నారు. ఆకలి కడుపులతో చావడం కన్నా పోరాడుతూ చావడం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన వీరనారీమణులు ఆనాటి అమరులు అని అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు స్త్రీ జాతిని సహాయం చేసింది మార్చి 8 అని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే దేశంలో బాల్య వివాహాల నిషేధ చట్టం, ప్రత్యేక వివాహ చట్టం , వరకట్నం నిషేధ చట్టం , సమాన పనికి సమాన వేతనం చట్టం , కుటుంబ కోర్టు చట్టం, మహిళలను అసభ్యంగా చిత్రించటాన్ని నిరోధించే చట్టం, ఆస్తి హక్కులో సమాన హక్కు చట్టం, భ్రూణ హత్యల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం, నిర్భయ చట్టం లాంటి అనేక చట్టాలు వచ్చాయని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతూ రాణిస్తూ అందరికీ ఆదర్శవంతంగా ఉంటున్నారని చొక్కాకుమారి తెలియజేశారు. కానీ భారతదేశంలో వినిమయ సంస్కృతి పెరిగిన తర్వాత నూతన ఆర్థిక విధానాలు వచ్చిన ఫలితంగా మహిళలపై రోజురోజుకు దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని స్త్రీని దేవతతో సమానంగా పూజించే భారతావనిలో మహిళలపై వేధింపులు నిత్య కృత్యమయాయాన్ని ఆవేదన వెలిబుచ్చారు. నిర్భయ లాంటి చట్టాలు ఉన్నా మహిళలపైనా దాడులు మాత్రం ఆగడం లేదని అన్నారు. ఆనాడు మనువాదం స్త్రీల యొక్క హక్కులను ఏ విధంగా హరించాలని చెప్పిన విధంగానే ఈనాటి మనువాదులు ఆ విధంగానే స్త్రీలను కించపరుస్తున్నారని విమర్శించారు. ప్రతిరోజు స్త్రీలు కుటుంబ హింస, లైంగిక హింస, రాజకీయ హింస, రాజ్యహింస ఎదుర్కొంటున్నారని అన్నారు. స్త్రీలను పండుగల పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తూ, పూజిస్తూ ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఎందుకు పాలకులు అరికట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. దేశంలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగాయని కేంద్రంలోని బిజెపి పాలనలో బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు చాలా పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వం కోసం, వారికి ఉన్న చట్టాల అమలు కోసం, వారి హక్కుల కోసం అందరూ ఐక్యంగా "అంతర్జాతీయ మహిళా దినోత్సవ " స్ఫూర్తితో పోరాడాలని చొక్కాకుమారి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జి. కవిత, ఆర్. వైష్ణవి , ఎం. లక్ష్మి , కే. ఎల్లమ్మ , ఏ. కమలమ్మ , కే. యశోద , ఎం. సుజాత , యం. పోచమ్మ , ఆర్. లక్ష్మి, డి. కలమ్మ, కే. లక్ష్మి, పి. గోదావరి, పి. భాగ్యమ్మ , జై. పోచమ్మ , ఏ. కావ్య , ఆర్. సంతోష , ఏ. మనమ్మ, కే. నాగమణి, జి. పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఒకప్పుడు నాలుగు గోడలకే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారు

## పంచాయతీ కార్యదర్శి గోపి



నాగారం నమస్తే హైదరాబాద్ :(మార్చి 08) ఒకప్పుడు నాలుగు గోడలకు పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మహిళలు అన్వేషించని రంగం అంటూ లేదు అని లక్ష్మాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లు చూసి ఇల్లాలని చూడమన్నారు. స్త్రీ కుటుంబానికి కళ్ళు, ఇంటికి దీపం ఇల్లాలు అని మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా నిలుస్తున్నారని అన్నారు. తాను ఎంచుకున్న రంగంలో తమదైన ముద్ర వేస్తూ సక్సెస్ అందుకుంటున్నారు. తాము ఎవరికీ తీసిపోమని నిరూపించుకుంటున్నారు. వివిధ రంగాలలోని మహిళలు సాధించిన విజయాలను గుర్తించడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కవిత,ఆశ కార్యకర్త శోభ, విబికే వెంకన్న,గిరి, మహిళా సంఘాల లీడర్లు, సభ్యులు, గ్రామ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు

# ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి 25 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలి

## ఎండిపోయిన పంట పొలాలను అధికారులు వెంటనే పరిశీలన చేయాలి


## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్




నమస్తే హైదరాబాద్ : జిల్లా వ్యాప్తంగా ఎండిపోయిన వరి పంట పోలాలను సంబంధిత అధికారులు పరిశీలించి ఎకరాకు 25 వేల రూపాయల నష్ట పరిహారం రైతులకు చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారము స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఎండలు తీవ్రం కావడంతో జిల్లాలో చాలా గ్రామాల్లో రైతులు నాటుపెట్టిన ఎకరాల కొద్దిగా వరి పంట ఎండిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు. ఒక్కొక్క రైతు ఎకరానికి 30 వేల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టి బోర్ల కింద, బావుల కింద వరి నాటు పెడితే నీళ్లు తగ్గి వరి ఎండిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున ఆవేదన పడుతూ ఆందోళన చెందుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము అన్ని గ్రామాలను పర్యటించి ఎండిన పొలాలను పరిశీలన చేసి వారికి ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. రానున్న బడ్జెట్లో బస్వాపురం ప్రాజెక్టుకు 350 కోట్ల రూపాయలు కేటాయిస్తే ప్రాజెక్టు పూర్తి అవుతదని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడం వల్ల యాదాద్రి భువనగిరి జిల్లాలోని సగం మండలాల్లో రైతాంగానికి సాగు నీరు సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిపిఎం పోరుబాట కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామాల్లో, పట్టణాల్లో పేరుకపోయినా మౌలిక సమస్యలతో పాటు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని 17 మండల తహశీల్దార్ కార్యాలయల ముందు ఈనెల 27,28, 29 తేదీలలో నిర్వహిస్తున్న "మహా ధర్నా " లో కూడా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, పాండాల మైసయ్య , మోటె ఎల్లయ్య , కొండపురం యాదగిరి, బొల్లెపల్లి లీల, అనాజిపురం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ , వడపర్తి శాఖ కార్యదర్శి పాండాల అంజయ్య , నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుండి జారీ పడిన గీత కార్మికుడు తీగల పరుశరాములు

జనగామ జిల్లా, దేవర్పుల (నమస్తే హైదరాబాద్): దేవర్పుల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన తీగల పరుశరాములు, తెలంగాణ ఉద్యమ కారుడు మాజీ వార్డ్ మెంబర్ వారి కుల వృత్తిలో భాగంగా తేదీ:08-03-2025 శనివారం రోజున ఉదయం 10:0గంటల కు తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో మోకు జారీ కింద పడిపోయాడు అత్యవసర చికిత్స నిమిత్తం హైద్రాబాద్ లోని నాగోల్ సుప్రజా హాస్పిటల్ చేర్పించడం జరిగింది



# పెండింగ్ కేసుల పరిష్కారానికి గొప్ప అవకాశం

ఏళ్ల తరబడి పెండింగ్‌లోని కేసుల పరి ష్కారానికి జాతీయ లోక్ అ దాలత్ గొప్ప అవకాశమని వనపర్తి జిల్లా కోర్టులో జా తీయ లోక్ అదాలత్‌ను ప్రా రంభించిన న్యాయాధికారి అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా జిల్లా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఏళ్లుగా పెం డింగ్‌లోని సివిల్, క్రిమినల్ కేసులను, వివాదాల ను పరిష్కరించుకోవచ్చు అన్నారు. లోక్ అదాల త్ ద్వారా కోర్టులకు వెచ్చించే సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా, కోర్టు ఫీజు కూడా వా పస్ పొందవచ్చు అని చెప్పారు. ఏదైనా కేసు ఒకసారి లోక్ అదాలత్ పరిష్కారం అయింది అంటే అది శాశ్వతంగా పరిష్కారమైనట్లేనని చె ప్పారు. నేటి లోక్ అదాలత్ ఏడు బెంచ్‌ల ద్వా రా మొత్తం 6,266 కేసులను పరిష్కరించినట్లు చెప్పారు. వాటిలో 2,663 క్రిమినల్ కేసులు కా గా 8 సివిల్ కేసులు, 3,595 ప్రీ లిటిగేషన్ కే సులు ఉన్నట్లు చెప్పారు. జాతీయ లోక్ అదాల త్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రజిని, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ న్యాయాధి కారి కవిత, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యా యాధికారి రవి కుమార్, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి వై.జానకి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి శ్రీ లత, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న కాట పెల్లి బ్రిడ్జి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు

నమస్తే హైదరాబాద్ : కాటపల్లి బ్రిడ్జి కంకర రోడ్డులో రోడ్డు ప్రమాదం భువనగిరి కి చెందిన జామ జయశంకర్ పల్లెర్ల ప్రాథమిక పాఠశాల టీచర్ ఈరోజు ఉదయం సుమారు 6 గంటలకు స్కూలు పిల్లలను టూర్ కు తీసుకపోవడానికి బయలుదేరి వెళుతుండగా కాటేపల్లి గ్రామం లోని అసంపూర్తిగా కంకర తేలి ఉన్న రోడ్డులో ప్రమాదం చోటుచేసుకుంది. తను వెళుతుండగా సడన్గా కంకర రోడ్లోకి వెళ్లాక తెలియకుండానే కారు కింద పడిపోవడం వలన కారుకు డ్యామేజ్ అవ్వడం జరిగింది కానీ టీచర్ జయశంకర్ కు అదృష్టవశాస్తూ ఏమి కాలేదు. అయితే అక్కడికి ప్రజలు చేరుకొని ఇలాంటి ప్రమాదాలు చాలా చోటు చేసుకుంటున్నాయని వాటిని నిరోధించడానికి రోడ్డు తొందరగా వేయవలసిన ఆవశ్యకత ఉందని అంటున్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

## స్త్రీ శక్తి అసాధారణమైనది నీడ్స్ ఎన్జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం



**నమస్తే హైదరాబాద్ :** మోటకొండూర్ మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నీడ్స్ ఎన్జీవో ఆధ్వర్యంలోహెల్త్ సూపర్ వైజర్ లకు, అంగన్ వాడి టీచర్లకు, ఏఎన్ ఎంలకు, ఆశా కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నీడ్స్ యన్జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ స్త్రీ శక్తి అసాధారణమైనది అని అణచివేతను అదిగమిస్తూ వివక్షత ఎదుర్కొంటూ ఎంతో మంది స్త్రీ మూర్తులు ఉన్నతమైన పదవులు నిర్వహిస్తూ సమాజానికి కీలకమైన సేవలు అందిస్తున్నారు అని మాహిళా సాధికారత సాధించినప్పుడే మహిళా లోకానికి నిజమైన మహిళా దినోత్సవం అని అన్నారు. స్త్రీ తన శక్తి యుక్తులతో కుటుంబాన్ని సమాజాన్ని నడిపిస్తున్న స్త్రీ మూర్తులందరికి వందనాలు అన్నారు. సమాజం లో ప్రతి వ్యక్తి మహిళా లోకాన్ని గౌరవించిచాలి అని అన్నారు ఈ కార్యక్రమంలోసీ డబ్ల్యూ సీ మెంబర్ కూనగాళ్ల మల్లేశం, యన్ కే యస్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్ర స్వామి మాదిగ,పి యల్ వి మౌలానా, మహిళా ఉద్యోగులు హెల్త్ సూపర్ వైజర్ లు సృజన,ఏ ఎన్ ఎం ధనమ్మ,అంగన్ వాడి టీచర్ లు పంతుల శోభ, యం పద్మ,మహాలక్ష్మీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సహారా ఇండియా సంస్థపై దుష్ప్రచారం


- సుప్రీంకోర్టులో లీగల్ సమస్యలు
- డిపాజిటర్లు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.
- ప్రతి డిపాజిటర్ కు డబ్బులు చెల్లిస్తాం



**నమస్తే హైదరాబాద్ :** సహారా ఇండియా డిపాజిట్ దారులకు,డిపాజిట్ చేసిన మెచ్యూరిటీ అమౌంటు తిరిగి పొందటంలో చాలా ఆలస్యం జరుగుతుందని. తమ డబ్బులు తిరిగి వస్తాయని నమ్మకాన్ని కోల్పోవడం వాస్తవమే, కానీ దీన్ని అవకాశంగా తీసుకుని కొంతమంది దురుద్దేశంతో నష్టపరచాలని,బురద జల్లుతూ, టార్గెట్ చేస్తూ సహారా ఇండియా కస్టమర్స్ ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గజ్వేల్ సహారా ఇండియా బ్రాంచ్ లో పనిచేసే ఏజెంట్లు పేర్కొన్నారు . ఆలస్యంగా నైనా వంద శాతం అందరికీ తమ డబ్బులని తిరిగి పొందే అవకాశం ఉన్నదని ఎందుకంటే సెంట్రల్ హోమ్ మినిస్టర్ అమిత్ షా ఏర్పరిచిన సహారా రిఫండ్ పోర్టల్ ద్వారా ఇప్పటికే చాలా డబ్బులు డిపాజిటర్లకు తిరిగి ఇవ్వడం జరిగిందన్నారు. సహారా ఇండియాకి సుప్రీం కోర్టులో లీగల్ సమస్యలు ఉండడంతో ఖాతాదారులకు డబ్బులు చెల్లించడం ఆలస్యం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశంతో సెబి ట సెక్యూరిటీ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఊ కి దాదాపు 20 వేల కోట్లు మొత్తాన్ని కష్టమర్స్,కి చెల్లించడం కోసం డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. సహారా పై నమ్మకం ఉన్న కస్టమర్లు ఇంతకుముందే ఓపెన్ చేసిన నెలవారి ఖాతా డబ్బులు కొంత మంది కంటిన్యూగా చెల్లించుచున్నారని. దీనికి సంస్థ ద్వారానే కంప్యూటర్ జనరేటెడ్ రిసిప్ట్ ఇవ్వడం జరుగుతుందని. ఆ వచ్చే కొద్దిపాటి కలెక్షన్ అమౌంట్ డిపాజిటర్లకే చెల్లించడం జరుగుతుందన్నారు. కస్టమర్లకు బ్రాంచ్ నుండి సర్వీస్ అవసరం ఉన్నందున,గజ్వేల్ బ్రాంచ్ లో మేనేజర్ లేకపోవడంతో ఏజెంట్ల ద్వారా బ్రాంచ్ నడపడం జరుగుతుందని సుప్రీంకోర్టు ఆదేశానుసారం ప్రతి డిపాజిటర్కు డబ్బులు తిరిగి చెల్లిస్తామని ప్రతి డిపాజిటర్ బ్యాంకు సిబ్బందికి సహకరించాలని కోరారు .కావాలనే కొంతమంది డిపాజిటర్లతో సహారా ఇండియా సంస్థపై దుష్ప్రచారం చేస్తూ డిపాజిటర్లకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఏజెంట్లు పేర్కొన్నారు.

# తిరుమలగిరి వ్యవసాయ మా ర్కెట్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు





**నమస్తే హైదరాబాద్ :** అంతర్జాతీయమహిళాదినోత్సవం సందర్భంగా సూర్యాపేటజిల్లాతిరు మలగిరి వ్యవసాయ మార్కెట్ క మిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ శనివారం తిరుమలగిరి మండలంలోని మహిళలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ తిరుమలగిరి వ్యవ సాయ మార్కెట్లో పనిచేస్తున్న మ హిళలందరికీ శాలువాలతో ఘనం గా సత్కరించి అంతర్జాతీయ మ హిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలి పారు. ఈ సంద ర్భంగా మార్కెట్ క మిటీచ్కెర్మన్ మాట్లాడుతూ సాధికా రత, లింగ సమానత్వం సాధించే దిశగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటి లోనూ మహిళలకే ప్రథమ ప్రాధా న్యతనిస్తోందని చైర్మన్ చామంతి గుర్తుచేశారు. సృష్టికి మూలం, జగ తికి ఆధారం,అలుపెరగని శ్రమత త్వంతో పనిచేస్తున్న నారీశక్తికి మా ర్కెట్ చైర్మన్ చామంతినరేష్ ప్రత్యే క వందనాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మి లాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్,మార్కెట్ కమి టీ డైరెక్టర్ రాపాక సోమేష్, మహ మ్మద్ హాఫీస్, దొడ్డ రమేష్, ఆంగో తు రాములు నాయక్, గాదరబో యిన ఉప్పలయ్య,రవి, ఎల్సోజు నవీన్,సోమయ్య, యస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, రాజు, సుధాకర్ నాయక్, సైద,బీమా హ మాలీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా బ్రిలియంట్ పాఠశాల మహిళా ఉపాధ్యాయిని లను సన్మానించిన యాజమాన్యం

**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రంలోని బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పాఠశాలలో ఈరోజు మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయినీలను ఘనంగా సన్మానించిన పాఠశాల ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి ఈ ఈ సందర్భంగా టీచర్స్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజిత, వైష్ణవి,మహారాజ్ ,లావణ్య, విజయ, నాగరాణి ,గౌతమి, భవాని, వేణి, అశ్విని, మౌనిక పాల్గొన్నారు.



# రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత..

**నమస్తే హైదరాబాద్ :** గుండాల విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా33/11%ఎజ% గుండాల విద్యుత్ సబ్స్టేషన్ మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గుండాల,పాచిల్ల, రామారం, మాసాన్పల్లి, మరిపడిగా, గంగాపురం, నూనె గూడెం, గ్రామాల్లో రేపు ఆదివారం ఉదయం 9 :గంటల నుండి 12: గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది అని విద్యుత్ శాఖ గుండాల %రాజు% అంబాల నరసింహ గారు తెలిపారు విద్యుత్ వినియోగదారులు పై విషయాన్ని గమనించి సహకరించగలరు మనవి.

# టీ జె యు ఆధ్వర్యంలో మహిళా జర్నలిస్టులకు ఘన సన్మానం



**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా టీజేయు మహిళ విభాగం అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళా రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న మరియు జిల్లా కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు సుధగాని నవీన్ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**నమస్తే హైదరాబాద్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు ఆధ్వర్యంలో మోటకొండూర్ గ్రామ పంచాయతీ మహిళా సిబ్బంది ని శాలువాలతో సన్మానించారు, అనంతరం బిజెపి జిల్లా నాయకులు తండ క్రిష్ణ ఆధ్వర్యంలో మోటకొండూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది ని వేర్వేరుగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో మాదిగలకు పద కొండు శాతం రిజర్వేషన్లు కల్పిం చాలని ఎంఆర్పిఎస్ డప్పుల ప్ర దర్శన

**నమస్తే హైదరాబాద్ :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఇటీ వల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ని యమించిన జస్టిస్ షమీం అక్తర్ రాష్ట్ర ప్రభుత్వానికి అందించిన ని వేదికలో ఉన్న లోపాలను సరిచేసి శాస్త్రీయంగా అధ్యయనం చేసి వ ర్గీకరణచేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షు లు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో శనివారం పూ లే అంబేద్కర్ చౌరస్తాలో డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సంద ర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎ మ్మెస్పి ఉమ్మడి నల్గొండజిల్లా కో- ఆర్డినేటర్ కందుకూరిసోమన్న మా దిగ మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ బడ్జె ట్ సమావేశాల్లో మాదిగలకు పద కొండుశాతం రిజర్వేషన్లు కల్పించా లని,ఎస్సీలను ఎబిసి కాకుండా ఎ బిసిడిలుగా నాలుగు గ్రూపులుగా సామాజిక వెనుకబాటు తన%శీ% ఆ ధారంగా వర్గీకరించాలని సోమన్న మాదిగతెలిపారు. తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్లో ఇద్దరు మాది గ సామాజిక వర్గానికి చెందిన శాస న సభ్యులకు మంత్రి పదవులను కల్పించాలని సోమన్న మాదిగ తె లిపారు. ఈ కార్యక్రమంలోసామా జిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య,సిపి ఎం పార్టీ నాయకులు కడెం లింగ య్య,ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు ఎమ్మార్పీ ఎస్ మండల పెద్దలు జేరిపోతుల యాదగిరి,కందుకూరి శ్రీనుమాదిగ ఎంఈఎఫ్ మండల నాయకులు కందుకూరి అంజయ్య మాదిగ,టిఆర్ఎస్ నాయకులు కందుకూ రి ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కా ర్యదర్శి కొండగడపల శ్రీనివాస్ మాదిగ,విహెచ్పిఎస్ జిల్లా ఉపా ధ్యక్షులు వేముల వెంకన్నమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులుపోతరాజు సురేష్ మాదిగ,డప్పు కళాకారుల సంఘం తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కందు కూరి రవి మాదిగ,డప్పు కళాకారు ల తిరుమలగిరి మండల ఉపాధ్య క్షులుజేరిపోతులశ్రీకాంత్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పల్లెర్ల సురేష్ మాదిగ డప్పు కళాకారుల సంఘం మండ ల నాయకులు కొమ్ము సోమయ్య మాదిగ,ట్రాన్స్ జెండర్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చిప్పల పల్లి నీహారిక తదితరులు పాల్గొ న్నారు.



# సృష్టికి మూలం అమ్మ...

- ఆడపిల్లలను రక్షించుకుందాం
- మహిళలు రాజకీయంగా ఎదగాలి
- మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** గతంలోని కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, గత సమైక్య పాలనలో తాగడానికి మంచినీళ్లు లేక మహిళలు ఖాళీ బిందెలతో రోడ్లమీద ధర్నాలు చేసే వారని మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని క్యాంపు కార్యాలయం వద్ద మహిళా దినోత్సవం సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ మాజీ మహిళా కౌన్సిలర్లు మరియు టిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలకు మహిళా దినోత్సవ సందర్భంగా శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో గోదావరి జలాలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన సురక్షితమైన నల్ల నీరును అందించి మహిళలను రోడ్ల మీదకి రాకుండా చేసిన ఘనత కేసిఆర్ దేన్నారు. మహిళలకు భరోసాగా మేనమామ కానుకగా మహిళలను ఆడబిడ్డలను గౌరవిస్తూ కల్యాణ లక్ష్మి పథకం తీసుకొచ్చి పెళ్లి చేసుకున్న ప్రతి ఆడ కూతురికి లక్ష రూపాయల ఆర్థిక సాయం చేసిన ఘనత కేసిఆర్ దేన్నారు. గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టికాహారం అందించడం కోసం న్యూట్రిషన్ కిట్టిన అందించిన ఘనత కేసిఆర్ ది అన్నారు. కెసిఆర్ కిట్టు ద్వారా తల్లి పిల్లలకు కావలసిన సామాన్లను కెసిఆర్ కిట్టు రూపంలో అందించిన ఘనత కేసిఆర్ ది అన్నారు, బీడీ కార్మికులకు పెన్షన్ , ఒంటరి మహిళలకు దేశంలోనే మొట్టమొదటిసారిగా పెన్షన్లను వితంతువులకు వృద్ధులకు, వికలాంగులకు నేరుగా పెన్షన్లను వారి ఖాతాలో జమ చేసిన ఘనత కేసిఆర్ ది అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో చదువుకునే పేద విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలో మైనార్టీ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థినిలకు కావలసిన వసతులను కల్పించి నాణ్యమైన విద్యతో పాటు హాస్టల్లో నాణ్యమైన భోజనాన్ని అందించిన ఘనత కేసిఆర్ దే నని ఆన్నారు. అస్కృత్తి పనులను అభివృద్ధి చేయకుండా ప్రతిపక్ష పార్టీపై దుష్ప్రచారం చేస్తూ కాలం వెళ్ళబుస్తున్నారని కాంగ్రెస్ ఏడాది పాలనతోనే ప్రజలు ప్రభుత్వాన్ని తిరస్కరించారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ లు మాదాసు శ్రీనివాస్, మాదాసు అన్నపూర్ణ,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమ దోపిడీ చేయిస్తున్న యాజమాన్యాలు అధికారులు పట్టించుకోని ప్రభుత్వాలు...

### దాసరి పండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

**నమస్తే హైదరాబాద్ :** ప్రైవేటు కంపెనీ యాజమాన్యాలు కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అధికారులు ప్రభుత్వ ప్రభుత్వాలు అధికారులు పట్టించుకోవడంలేదని %ఏఱబ% జిల్లా అధ్యక్షులు దాసరి పండు అన్నారు ఈరోజు నా బోనగిరి పట్టణంలోని ఇండస్ట్రీ ఏరియాలో సిఐటియు ఆధ్వర్యంలో బోనగిరి ఇండస్ట్రీ ఏరియాలో కార్మికుల సమస్యలు సర్వే చేయడం జరిగింది ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ భువనగిరి పట్టణ పరిధిలో ఉన్న ఇండస్ట్రీ ఏరియాలో పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని యాజమాన్యాలు తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్ర మా ను తూచుకుంటున్నారని ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి కంపెనీ ప్రిన్సెస్ లోనే నివాసం ఉంచుకుంటూ ఎలాంటి కార్మిక చట్టాలు అమలు చేయకుండా కనీస సౌకర్యాలు కల్పించకుండా అదనపు గంటలు పనిచేయుచుకుంటూ ఎలాంటి కార్మిక చట్ట లాభాలు గడిస్తున్నారని ప్రభుత్వ అధికారులు లేబర్ అధికారులు జిల్లా కేంద్రమైన కళ్ళు ఉండి చూడనట్టుగా విహరిస్తున్నారని వెంటనే ఇండస్ట్రీ ఏరియాలో కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో %ఏఱబ% జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ నాయకులు పులేందర్ రమేష్ గణేష్ ఐలేష్ వెంకయ్య కొమురయ్య లక్ష్మీ ఎల్లమ్మ పుల్లమ్మ హేమలత లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు



# ఆర్ అండ్ ఆర్ కాలనీ పేరిట కోట్లు దండుకున్న బిఆర్ఎస్ నేతలు

- పాపపు సొమ్ములో నీవు కూడా భాగస్వామియేనని మర్చిపోకు
- తన అనుచరులకు డబ్బు, ప్లాట్లు దోచిపెట్టిన బిఆర్ఎస్ నేతలు
- రవాణ, ఇతర సహాయం పేరిట మంజూరైన నిధులు ఏమయ్యాయి...?
- మీడియా సమావేశంలో భూనిర్వాసితులు, కాంగ్రెస్ నేతల ఆగ్రహం



**నమస్తే హైదరాబాద్ :** బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డికి గజ్వేల్ ప్రజలు మూడు సార్లు బుద్ధి చెప్పినా సిగ్గు తెచ్చుకోకుండా నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహారెడ్డి విమర్శించారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సర్వం కోల్పోయిన ఆర్అండ్ఆర్ కాలనీ బాధితుల తోకలిసి వారు మాట్లాడారు. మల్లన్న సాగర్ నిర్మాణం పేరిట ఏడు గ్రామాల ప్రజలను కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, వారి తాబేదార్ ప్రతాప్ రెడ్డి నిలువునా మోసం చేసి అనుచరులకు నిబంధనలకు విరుద్ధంగా వందల ప్లాట్లు, రూ కోట్ల నగదు దోచుపెట్టినట్లు విమర్శించారు. కెసిఆర్ క్యాంపు కార్యాలయంలో స్వయంగా మాజీ మంత్రి హరీష్ రావు ప్రతి ఇంటికి రవాణ, ఇతర ఖర్చుల కింద రూ 50 వేలు ఇచ్చినట్లు ప్రకటించగా, మరి ఆ నిధులు ఏమయ్యాయని, ఎవరికి దోచిపెట్టారని నిలదీశారు. ముఖ్యంగా నిర్వాసిత గ్రామాలలో బాధితులకు తీవ్ర అన్యాయం చేసిన బిఆర్ఎస్ నేతలు అక్రమంగా స్థలాలు కబ్జా చేసినట్లు ఆరోపించారు. కనీసం గుడి, బడి, స్మశాన వాటిక, కబ్రిస్తాన్ లకు సైతం స్థలాలు మిగలకుండా కాజేసిన నీ అనుచరులను ముందు నిలదీయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ అండతోనే అవినీతి, అక్రమాలకు పాల్పడగా, నిలదీసిన లక్ష్మాపూర్ గ్రామ యువకుడిని హత్య చేసేందుకు సైతం కుట్రలు పన్నిన విషయాన్ని వారు గుర్తు చేశారు. అంతేకాకుండా గజ్వేల్ ఇందిరా పార్క్ నుండి కోట మైసమ్మ వరకు రోడ్డు విస్తరణలోని బాధితులను ఆదుకుంటామని హామీ ఇవ్వగా, అధికారం కోల్పోయాక కల్లబొల్లి మాటలతో బాధిత కుటుంబాలను రెచ్చగొట్టడం సిగ్గుచేటని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఇండ్ల పంపిణీ పేరిట రాజకీయం చేసిన ప్రతాప్ రెడ్డి మరి వారికి ఇండ్లు ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించారు. లాటరీ పద్ధతిన లబ్ధిదారులను గుర్తించిన అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ప్రతాపరెడ్డి కొంతమంది కౌన్సిలర్ల అండతో ఆ లిస్టును తొక్కి పెట్టి మున్సిపల్ లో రాజకీయం చేసింది ఇంకా గజ్వేల్ ప్రజలు మర్చిపోలేదని అన్నారు. పదేళ్లపాటు కేసీఆర్ హరీష్ రావులతో అంటగాగిన ప్రతాపరెడ్డి ప్రస్తుతం ఆ నెపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పై నెట్టడం ఆయన నీతిమాలిన రాజకీయాలకు అద్దం పడుతుందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ కాకుండా ప్రతాప్ రెడ్డి మాట్లాడడం తగదని, దమ్ముంటే కేసీఆర్ ను బయటకు తీసుకురావాలని, సెక్రటేరియట్ కాకుండా ముందు కేసీఆర్ ఫా%శీ% హౌజ్ ముందు ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత గ్రామాల ప్రజలు, మున్సిపల్ పరిధిలోని పేదలు ప్రతాప్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని వివరించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి యాదయ్య నాయకులు కుట్ల లక్ష్మారెడ్డి నక్క రాముడు గౌడ్ అంజి యాదవ్ ఉడెం శ్రీనివాస్ రెడ్డి జూపల్లి లక్ష్మన్ జహీర్ జహగిర్ దప్పు గణేష్ అందిపూర్ బలగౌడ్ దయల యాదగిరి శ్రవణ్ అరుణ్ ఆర్ అండ్ ఆర్ కాలనీ నాయకులు ఉపేందర్ ప్రమోద్ పిట్ల శ్రీను రాములు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీరస్తు...శుభమస్తు... ఘనంగా మహిళా దినోత్సవం

### సెయింట్ జూడ్స్ ప్రిన్సిపల్ ఉషారానికి జ్ఞాపకార్థంగా ఫోటో అందించిన ఉపాధ్యాయ బృందం






**నమస్తే హైదరాబాద్ :** స్త్రీరస్తు శుభమస్తు అంటూ సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాంతి జ్యోతి, షీలా స్నేహలత రిటైర్డ్ టీచర్ సెయింట్ జూడ్స్ హై స్కూల్ వారు పాల్గొన్నారు. ముఖ్య అతిథుల విద్యార్థిని విద్యార్థుల మరియు తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవ సందర్భంగా నారీమణులకు పాఠశాల ఆవరణంలో పోటీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఆనందహేళలో గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాల్యంలో బాల బాలికలకు ఎదురైన ఇబ్బందులను ఒడిదుడుకులను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొరాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు జీవితంలో ఎదురయ్యే సమస్యలను దీటుగా ఎదుర్కొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. మహిళలు చైతన్యవంతులై ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి ఆశించిన లక్ష్యాలను సాధించాలని ఉషారాణి అన్నారు. మహిళలకు అన్ని విధాలుగా సమాజంలో పురుషులకు సమానంగా స్త్రీలు పోటీపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉషారాణి సూచించారు. ఇప్పుడున్న సమాజంలో ప్రపంచంలో సగభాగానికి పైన మహిళలే ఉన్నారని ఎన్నో రంగాలలో ముందుండి స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ల ద్వారా ఎన్నో అవకాశాలను కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చైతన్యంతో ముందుకెళ్తే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని ఉషారాణి తెలిపారు. మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ముందుకెళ్లాలని గతంలో మహిళలు చదువుకు ఆదరణకు దూరంగా ఉండేవారు కాలం మారినకొద్దీ పురుషులతో సమానంగా పోటీపడి ప్రతి రంగంలో ముందు ఉండాలన్నారు. సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మగవాళ్ళకి దీటుగా అన్ని రంగాలలో రాణించాలని కోరుతున్నాను అన్నారు. మహిళలు గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు మహిళలు మరిన్ని పదవులు ఆశించాలని కోరారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో.. అక్కడ దేవతలు కొలువై ఉంటారని ఎక్కడ స్త్రీలు గౌరవింపబడరో అక్కడ సత్కర్మలకు విలువ ఉండదని ఆమె గుర్తు చేశారు. అనంతరం పాఠశాలలో మహిళలకు నిర్వహించిన పోటీల్లో విజయం సాధించిన మహిళా మణులకు బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదగా ప్రధానోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మొకిలా మాస్టర్ మైండ్ స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవం,

**నమస్తే హైదరాబాద్ :** శంకరపల్లి మండలంలోని కోకిల మాస్టర్ మైండ్ స్కూల్లో మహిళా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా మొకిలా మాజీ ఎంపీటీసీ సభవత్ సరిత రాజు నాయక్ ను సన్మానించారు,ప్రిన్సిపాల్ అన్నపూర్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మా పాఠశాలలో వివిధ రంగాల్లో సేవలు అందించిన మహిళలకు సన్మానం చేయడంతో పాటు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది



# వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో

## "అంతర్జాతీయ మహిళా దినోత్సవమ్...

**నమస్తే హైదరాబాద్ :** సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశానుసార ప్రకారము స్థానిక బాగాయాత్ హై స్కూల్ నందు వాసవి మహిళా ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం చేయబడింది మరియు వారికి క్లబ్ తరపున చిరుకానుకలు ఇవ్వనైనది ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య, సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్, ట్రెజరర్ కొడితాల కరుణాసాగర్, ఉపాధ్యక్షుడు పద్మాల ప్రభాకర్, రీజియన్ చైర్మన్ తాటిపల్లి రవీందర్, జోన్ చైర్మన్ పోకల సోమన్న ,మాజీ సెక్రటరీ బల్లి సోమశేఖర్ క్లబ్బు కార్యవర్గ సభ్యులు పబ్బ వెంకట రామకృష్ణ, సముద్రాల వివేక్, రాచకొండ హరికృష్ణ , వాసవి వనిత సభ్యురాలు కే సునీత తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు కే సునీత, తల్లం పద్మ , జీడిగం శ్రీ వాణి, బెల్దే సునీత, తిప్పిరి శెట్టి సరిత, అన్విత గార్లకు సన్మాన చేయనైనది .



# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## భూక్య సంతోష్ నాయక్ ..



**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గిరిజన కళాశాల వసతి గృహంలో మహిళా దినోత్సవాన్ని ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మహిళా దినోత్సవం ఉద్దేశించి విద్యార్థులకు అవగాహన కల్పించారు, మహిళా దినోత్సవ సందర్భంగా విద్యార్థులు మరియు అందులోని సిబ్బందిలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది, మరియు మహానుభావుల ఫోటోలు బహుకరించడం జరిగింది, ప్రతి స్త్రీ అద్భుతమైన శక్తిని కలిగి ఉంటుంది, సమాజంలో మహిళలు ఆత్మగౌరవంగా తలెత్తుకునేలా బతకాలంటే కేవలం విద్య వల్లనే సాధ్యమవుతుంది, చదువుకుంటేనే దేన్నైనా సాధించవచ్చు, చరిత్రలో ఎంతోమంది వీరనారులు ఈ దేశ స్వతంత్రం పోరాటం లోనూ, ఈ దేశ నిర్మాణంలోనూ, పాచి పని చేసే స్థాయి నుంచి రాష్ట్రపతి వరకు ఈరోజు మహిళలు ఎదుగుతున్నారు, కాబట్టి విద్యార్థులు ఒక లక్షలు ఏర్పరచుకొని, ఆ లక్ష్యం దిశగా భవిష్యత్తులో అత్యున్నత స్థానంలో ఎదగాలని, మీ ఉపాధ్యాయులు, మీ తల్లిదండ్రులు కన్న కలలను సహకారం చేసుకోవాలని, ఇది పరీక్షల సమయం కాబట్టి సమయం వృధా చేసుకోకుండా శ్రద్ధగా ప్రశాంతంగా చదివి మంచి మార్కులతో పాస్ అవ్వాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు సిబ్బందులు మరియూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, జి వి ఎస్ జిల్లా నాయకులు అరుణ్ నాయక్ పాల్గొన్నారు

## మహిళా దినోత్సవ సందర్భంగా... చీరలు, నగదు,సహాయం,అందజేసిన మహమ్మద్ షాబుద్దీన్ ఖాన్

# రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్ షాబుద్దీన్ ఖాన్




**నమస్తే హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామపంచాయతీ ఆఫీస్ లో.... బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు మహ్మద్ షాబుద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో.... పారిశుద్ధ కార్మికులకు.. చీరలు, నగదు, శాలువాలతో సన్మానం చేయడం జరిగింది.రంగారెడ్డిజిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్. షాబుద్దీన్ ఖాన్.... మాట్లాడుతూ... పెద్దపులి నాగారం గ్రామంలో... పారిశుద్ధ కార్మికుల సేవలను చూసి ప్రతి ఒక్కరు స్పందించవలసిన అవసరం ఉంది అని తెలియజేశారు. నూతన సంవత్సరం మొదలుకొని. డిసెంబర్ నెల వరకు ఎలాంటి పండుగలు వచ్చినా పారిశుద్ధ్య కార్మికులు ముందుండి గ్రామంలో ఉన్న చెత్తాచెదారాన్ని దూరం చేస్తున్న అటువంటి కార్మికులను గుర్తించవలసిందిగా కోరారు... మహిళా దినోత్సవ సందర్భంగా... షాబుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ....మహిళలు కుటుంబాల్లోనే కాదు, సమాజ నిర్మాణంలోనూ కీలకమైన శక్తి. "స్త్రీ లేకుండా సృష్టి లేదు". మహిళల హక్కులు, సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లు, భవిష్యత్తు దిశగా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించే రోజు నేడు. ఈ దినోత్సవానికి మూలాలు 1900వ దశకంలోనే కనిపిస్తాయి. 1908లో అమెరికాలోని న్యూయార్క్ నగరంలో 15,000 మంది మహిళలు తమకు సమాన వేతనం, పనిఒడిగే గంటల తగ్గింపు, ఓటు హక్కు కోసం పోరాడారు. 1910లో కోపెన్‌హేగెన్‌లో జరిగిన సోషలిస్ట్ ఇంటర్నేషనల్ సమావేశంలో మహిళా దినోత్సవాన్ని ప్రతిపాదించగా, 1911లో మొదటిసారి జర్మనీ, ఆస్ట్రియా, డెన్మార్క్, స్విట్జర్లాండ్‌లలో దీనిని జరిపారు. 1975లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా మహిళా దినోత్సవాన్ని గుర్తించింది.

"స్త్రీ లేకుండా సృష్టి లేదు..." ఈ మాట కేవలం ఒక నినాదం మాత్రమే కాదు, అది సమాజ అస్తిత్వానికి అక్షరసత్యం. పురాణకాలం నుంచి ఇప్పటి వరకు స్త్రీ శక్తి తన విలక్షణతను నిరూపించుకుంటూ దేశ నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. ఒకప్పుడు సామాజిక బంధనాలు, కట్టుబాట్లతో సమానత్వం కోసం పోరాడిన మహిళలు, ఇప్పుడు దేశాన్ని ఏలే స్థాయికి ఎదిగారు.మహిళల ప్రగతికి నిదర్శనాలురాజకీయ రంగంలో శక్తివంతమైన మహిళలు నాడు ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు వంటి వీర మహిళలు స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించగా, నేడు మహిళలు ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు. ఇందిరా గాంధీ (భారత తొలి మహిళా ప్రధాని), ద్రౌపది ముర్ము (భారత తొలి ఆదివాసీ మహిళా రాష్ట్రపతి), మమతా బెనర్జీ, జయలలిత, మయావతి లాంటి నేతలు పాలనలో నిపుణతను చాటారు.వ్యాపార %డ% పారిశ్రామిక రంగంలో మహిళా మేటి నేతలుఒకప్పుడు వ్యాపార రంగం పురుషుల ఆధిక్యంతో నడిచేది. కానీ ఇప్పుడు కిరణ్ మజుందార్ షా (బయోకన్ ), ఫాల్గునీ నాయర్ (నైకా ), ఇందిరా నూయి (పెప్సీక మాజీ సీఈఓ ), ఎస్. సౌమిత్రి (స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా మాజీ చైర్‌పర్సన్) లాంటి మహిళలు ప్రపంచ వ్యాపార రంగంలో తమ సత్తా చాటారు.అంతరిక్ష %డ% విజ్ఞాన శాస్త్రంలో మహిళల ఆధిపత్యంభారతీయ మహిళలు నేడు రాకెట్ సైన్స్ కూడా శాసిస్తున్నారు. కల్పన చావ్లా, సునీతా విలియమ్స్ అంతరిక్షంలో భారతీయ మహిళల ప్రతిభను ప్రదర్శించగా, ఋటియు కరిధాల్, నందిని హరిణథ్ లాంటి శాస్త్రవేత్తలు ఐఎస్ఆర్ఓ విజయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.రక్షణ రంగంలో మహిళల సంచలనాలునేడు భారత సేనల్లో మహిళలు కమాండింగ్ అధికారులుగా పని చేస్తున్నారు. అభిలాషా బార్‌డ్వాజ్, అవని చతుర్వేది, భవానీ దేవి లాంటి మహిళలు వైమానిక, సైనిక, క్రీడా రంగాల్లో భారత గౌరవాన్ని పెంచారు.

క్రీడా ప్రపంచంలో భారత మహిళల ప్రభావంభారత మహిళలు ఫుట్‌బాల్, క్రికెట్, బాక్సింగ్, బ్యాడ్మింటన్ లాంటి క్రీడల్లో జాతీయ గర్వంగా నిలుస్తున్నారు. పి.వి.సింధు, కోమ్, మిథాలీ రాజ్, సానియా మీర్జా, హర్మన్‌ప్రీత్ కౌర్ లాంటి క్రీడాకారిణులు అంతర్జాతీయ వేదికలపై భారత మేటి ప్రతిభను చాటుతున్నారు.భవిష్యత్తు లక్ష్యం %-% పూర్తి లింగ సమానత్వంమహిళలు ఎన్నో రంగాల్లో తమ సత్తా చాటుతున్నా, ఇంకా సమాజంలో లింగ వివక్ష, చట్టపరమైన అవరోధాలు, కుటుంబ ఒత్తిళు వంటి సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. అందుకే మహిళల అభివృద్ధికి మరింత దోహదపడాలి. విద్య, ఆర్థిక స్వావలంబన, లింగ సమానత్వ విధానాలు మరింత బలపడాలి.నేడు మహిళలు అన్ని రంగాల్లో దేశాన్ని ఏలే స్థాయికి ఎదిగారు. కానీ ఇది ప్రారంభం మాత్రమే! "స్త్రీల అభివృద్ధి అంటే దేశ అభివృద్ధి" అనే అర్థంతో మహిళా శక్తికి మరింత ఆదరణనివ్వాలి.ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా %-%"ఒక్క రోజు కాదు, ప్రతి రోజూ మహిళా శక్తిని గౌరవించాలి!"

# ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన.... బర్రె జహంగీర్(బిజెఆర్)



**నమస్తే హైదరాబాద్ :** జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్ ను బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూతబడిన పాఠశాలలన్నిటిని పునః ప్రారంభిస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అవుతాయని, ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ లు హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు అలాగే ఎస్సీఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం చూపేందుకు సహకరిస్తాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్య నారాయణ, గౌరవ సలహాదారులు బండ రవి వర్ధన్ మాదిగ, సిఎస్టి ఉపాధ్యాయ సంఘం నాయకులు తొంట కృష్ణ, బొడ్డు కృష్ణ, పరశురాములు, ఎస్సి సెల్ కాంగ్రెస్ పార్టీ విభాగం జిల్లా అధ్యక్షులుదర్గాయి హరి ప్రసాద్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇక్కడ దేవేందర్ మాదిగ జాలియం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# సమాజ హితం కొరకు జర్నలిస్టుల వార్తలు ఉండాలి : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** అక్రమార్కుల వెన్నులో భయం పుట్టేలాగా జర్నలిస్టుల వార్తలు ఉండాలని అది సమాజ హితం కొరకు ఉపయోగపడాలని అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కఫార్ ప్రసాదరావు డైరీ ని అందించి జర్నలిస్టుల సమస్యల కోసం పరిష్కారం కోసం యూనియన్ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జర్నలిస్టుల పేరు చెప్తే అవినీతిపరులు గుండెల్లో రైళ్లు పరిగెత్తే లాగా ఉండాలని దేశంలో జరుగుతున్న చెడుపై జర్నలిస్టులు పోరాటం చేసి సామాజిహితంలో తమ పాత్ర పోషించాలని కోరారు. రాబోయే రోజుల్లో మంచికి చెడుకు తేడా లేకుండా పోతుందని అది జర్నలిస్టులు మంచి వైపే ఉండి చెడుపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఫేక్ వార్తలు ఖండించి నిజాలను నిర్భయంగా చెప్పే జర్నలిస్టుల వైపే భారత ప్రభుత్వం భారత ప్రజలు మద్దతుగా ఉంటారని తెలిపారు. తెలంగాణలో అనేక సమస్యలపై పోరాటం చేసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అలుపెరుగని పోరాటానికి అభినందనలు తెలిపారు. జర్నలిస్టులో అనేవారు నిరంతరం కొత్త కొత్త విషయాలను సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేలాగా ప్రభుత్వాలపై అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి మంచి సమాజ నిర్మాణంలో జర్నలిస్టులు పెద్దన్న పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వాలు తప్పు చేసిన మంచి చేసిన వాటిని ప్రజల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు.

# అల్లాపూర్ లో అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ..



**నమస్తే హైదరాబాద్ :** : పిట్లం మండలం అల్లాపూర్ గ్రామంలోని శనివారం నాడు ఉదయం హనుమాన్ గుడి ప్రాంతంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గైని. పోచయ్య ఆధ్వర్యంలో దళిత నాయకులు, గ్రామస్తులు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ఆలోచన విధానాలే ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మహిళల అభ్యున్నతికి బంగారు బాటలని అని తెలిపారు. దేశాభివృద్ధిలో అంబేద్కర్ కృషి ఎంతో ఉందన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానముందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జి. పోచయ్య, ఉప అధ్యక్షులు జి. రాములు, సెక్రటరీ పీ. రాజు, జాయింట్ సెక్రటరీ జి. సాయిరాం, సోషల్ మీడియా ఇంచార్జ్ జి. శ్రీకాంత్, సలహాదారులు జి.నాగయ్య, జి.లింగయ్య, జి.రాములు పెద్ద, జి.అంబయ్య, సభ్యులు జి.సతీష్, జి.పండరి పవర్, జి.సాయిరాం, జి.సాయిలు, జి.వినోద్, జి.వంశీ, జి.సాయిలు, జి.శ్రీనివాస్, జి.బస్వంత్, జి.రాములు, జి.సాయిలు, జి.రాములు, జి.సాయిలు, పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 09-03-25 (4).pmd 8 3/9/2025, 1:27 AM